క్లుప్తంగా

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



కూచిపూడి(మొవ్వ): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకం చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి కంచర్ల శివప్రసాద్ సూచించారు. కూచిపూడి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కూచిపూడి పంచాయతీ కార్యాయలం, శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సంజీవని వైద్యాలయం, రైతు బజార్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కే రామాంజనేయులు, వి.రవిబాబు, హెచ్.ఎం.ఎన్ శేషసాయి కుమార్, గ్రామ ప్రముఖులు కొండవీటి అమర బాలేశ్వరరావు, రోటరీ సభ్యులు కే మంజునాథ్, బి.వెంకటేశ్వరరావు, పాగోలు రమేష్ బాబు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడికి పితృ వియోగం



గుడివాడ టౌన్: వైఎస్సార్ సీపీ గుడివాడ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్ (పసి) తండ్రి రేమల్లి గాబ్రియేల్ (72) కొంతకాలంగా అనారోగ్యంగా బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఈయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి శివ సుబ్రహ్మణ్యేశ్వరరావు (చంటి), నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, వైఎస్సార్ సీపీ నాయకులు మామిళ్ల ఎలీషా, వెంపటి సైమన్, విక్టర్ పాల్ తదితరులు సంతాపం తెలిపారు.

సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ముదినేపల్లి రూరల్: అకాల మరణం చెందిన కుటుంబాల సభ్యులకు ప్రభుత్వం బీమా ద్వారా అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య అన్నారు. మండలంలోని పెదపాలపర్రుకు చెందిన కొడాలి ఆదిశేషు గుండెపోటుతో ఇటీవల మృతి చెందగా వైఎస్సార్ బీమా పథకం కింద రూ.లక్ష ఆర్థిక సాయం మంజూరైంది. తొలుత రూ.10 వేల నగదును మంగళవారం ఆదిశేషు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పథకం వల్ల పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ స్థానిక నేతలు మెరుగుమాల వెంకటేశ్వరరావు, గంటా కోటేశ్వరరావు, సచివా లయ వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

బడిబయట విద్యార్థుల గుర్తింపు

మండవల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తోందని చిన్నారుల తల్లిదండ్రులకు సీఆర్పీ టి.సుబ్రహ్మణ్యం వివరించారు. మండలంలోని పెరికెగూడెం ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు డి.రామకృష్ణ, లింగాల కాంప్లెక్స్ సీఆర్పీ టి.సుబ్రహ్మణ్యం, పెరికెగూడెం వెల్ఫేర్ అసిస్టెంట్ జగదీష్ పర్యవేక్షణలో మంగళవారం ఏడుగురు బడి బయట విద్యార్థులను గుర్తించారు. వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి, పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, పథకాలు వినియోగించుకుని పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. వారిని ఒప్పించి చిన్నారులను బడిలో చేర్పించినట్టు సీఆర్పీ తెలిపారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

గుడివాడ టౌన్: అవనిగడ్డకు చెందిన సీనియర్ న్యాయవాది గౌరిపర్తి శ్రీనివాసరావుపై దాడి చేయడాన్ని గుడివాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఖండించారు. దాడికి నిరసనగా న్యాయవాదులు విధులు బహిష్కరించి మంగళవారం కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ సీనియర్ న్యాయవాది శ్రీనివాసరావుపై దాడి చేయడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కౌంటర్ కేసు పెట్టడాన్ని వారు తప్పుపట్టారు. దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మలచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకట రమణ, న్యాయవాదులు జి.రాంబాబు,రవికుమార్, సీహెచ్ కుటుంబరావు, జి.రమేష్ మనోహర్ పాల్గొన్నారు.

మహిళపై దాడి

మండవల్లి: గున్నసపూడిలో మహిళపై దాడి ఘటనపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు మంగళవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని గున్నసపూడికి చెందిన పొట్ల పద్మ ఇంటి నిర్మాణ పనుల కోసం రోడ్డుపై సిమెంట్ కలుపుతున్నారు. అటువైపు వచ్చిన ఫ్రాన్స్ మోజెస్ అనే వ్యక్తి ఆగ్రహం వ్యక్తం చేశాడు. వారిద్దరి మధ్య వాగ్వాదం పెరిగింది. మోజెస్ దుర్భాషలాడుతూ తన జుట్టు పుట్టుకుని లాగినట్లు పద్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ టీ రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికే సురక్ష

ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: ప్రజలు ప్రతినిత్యం ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని ఊటుకూరులో జగనన్న సురక్ష గ్రామసభ మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ ప్రజలు అవస్థలు పడుతూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను స్థానికంగానే పొందడానికి ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారన్నారు. సమావేశంలో 350కు పైగా ధ్రువీకరణ పత్రాలను ప్రజలకు అందజేశారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ సుధాబత్తుల వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు దూసనపూడి లక్ష్మీ కుమారి, వైస్ఎంపీపీ రాచూరి రాధా, సొసైటీ అధ్యక్షుడు బొర్రా హరిబాబు, ఉపసర్పంచ్ జంపాన రామకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు శీలం రామకష్ణ, కోమటి విష్ణువర్ధన్, పుట్ల కృష్ణారావు, సూరిశెట్టి రాంబాబు, పగడాల సాయిరాం, తహసీల్దార్ కే శ్రీనివాస్, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండవల్లి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండలంలోని పుట్లచెరువు సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందుస్తున్నట్టు తెలిపారు. పథకాలను సద్వినియోగం చేసుకుని సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన సూచించారు. దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్(రాము), జెడ్పీటీసీ ముంగర విజయనిర్మల, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బి.యేసోబురాజు, సర్పంచ్ గురుగుబెల్లి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ మెట్ట వెంకట్రావు, జిల్లా వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, మెండా సురేష్, సర్పంచ్ కాగిత సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ ముంగర గోపాలకృష్ణ, బొబ్బిలి రత్తయ్యనాయుడు, ఎంపీడీఓ టీకే వెంకటరమణ, తహసీల్దార్ కె.రాజ్‌కుమార్, పాలకవర్గ సభ్యులు, వలంటీర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పమిడిముక్కల: లంకపల్లి సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధా ప్రవీణ్, సర్పంచి వేమూరి రత్నకుమారి, శ్రీరంగపురం సర్పంచ్ దిమ్మెట పద్మావతి, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, ఎంపీటీసీ మీర్జా సజాద్ అలీ, వైఎస్సార్ సీపీ నాయకులు కొడాలి రాంబాబు, వేమూరి రమేష్, కనుమూరి వెంకటేశ్వరరావు, గండ్రపు స్వరూపరావు తదితరులు పాల్గొన్నారు.

596 ధ్రువీకరణ పత్రాల పంపిణీ

పెదముత్తేవి(మొవ్వ): జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పెదముత్తేవిలో 596 ధ్రువీకరణ పత్రాలను సర్పంచ్ ఉప్పలపాటి నాగలక్ష్మి ప్రసన్న, ఎంపీటీసీ ఉప్పలపాటి జ్యోతి అందజేశారు. మంగళవారం మొవ్వ మండలం పెదముత్తేవి గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, డీటీ డి.గోపాలరావు, ఈవో వక్కలగడ్డ నరసింహారావు, వీఆర్వో డి.శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ ప్రవేశ పెట్టిన జనగన్న సురక్ష ద్వారా ఎంతో మంది పేదలకు మంచి జరుగుతుందని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. పెదపారుపూడి సచివాలయం వద్ద మంగళవారం జగనన్న సురక్ష ద్వారా సుమారు 1512 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను ఎంపీపీ చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జనగన్న సురక్ష ద్వారా ఎన్నో సంవత్సరాలు సమస్యలు ఉన్న లబ్ధిదారులకు పత్రాలు అందజేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. వైస్ఎంపీపీ పానుగుమాటి రజిని, మండల సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, పెదపారుపూడి, ఈదులమద్దాలి సర్పంచ్‌లు చప్పిడి సమీరా, వంగర హిమబింధు, ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి, తహసీల్దార్ వి.నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి చైతన్య శ్రీనివాస్, వీఆర్వో ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం జనార్ధనపురం గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఆర్డీఓ పి.పద్మావతి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జగనన్న సురక్ష ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలన్నీ అందాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారునికి అందటంలో అడ్డంకిగా ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించేందుకు కావలసిన 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా తీసుకోవచ్చన్నారు. మొత్తం 1041 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.భవన్నారాయణ, ఎంపీడీఓ కేవీ కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, ఎంపీపీ పెయ్యల ఆదాం, వైస్ ఎంపీపీ జయరాజు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, మండలి వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కె.కుమార్‌రెడ్డి, సర్పంచ్ దారం మరియమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు కె.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పెదమద్దాలి(పామర్రు): ప్రజలందరికీ ప్రభుత్వం సంక్షేమ లబ్ధి చేకూర్చటమే ప్రభుత్వ లక్ష్యమని పామర్రు జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. మండలంలోని పెదమద్దాలి గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎవరూ కూడా నష్టపోకుండా వారికి సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారన్నారు. అనంతరం అర్హులైన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, మండల సచివాలయ కన్వీనర్ సురేష్‌రెడ్డి, గ్రామ సర్పంచి బందెల జెర్సీ శాంతకుమారి, ఎంపీటీసీ కాకొల్లు రాజ్యలక్ష్మి, మండలపరిషత్ అధికారి వై.రామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు పాలడుగు రాంప్రసాద్, బి.జయరాజు తదితరులు పాల్గొన్నారు.



ఊటుకూరులో ధ్రువీకరణపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



పుట్లచెరువులో ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, పక్కన ఎంపీపీ పెద్దిరెడ్డి



పెదమద్దాలిలో ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న జెడ్పీటీసీ స్వరూపరాణి, ఎంపీపీ అశోక్‌కుమార్

అందరి సంక్షేమం సురక్ష లక్ష్యం

గుడివాడరూరల్: జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గద్దే పుష్పరాణి అన్నారు. మండలంలోని రామనపూడి సచివాలయం వద్ద మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 480 మందికి ధ్రువీకరణ పత్రాలను ఎంపీపీ, జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, తహసీల్దార్ ఆంజనేయులు చేతుల మీదుగా అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ప్రజలకు వరం లాంటిదన్నారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, ఎంపీడీవో వెంకటరమణ, ఆర్ఐ నాగబాబు, రామనపూడి సర్పంచి మీగడ మురళీధర్, సీపూడి సర్పంచ్ కలతోటి థామస్, వైఎస్సార్ సీపీ నాయకులు గద్దే రాము, కర్రే నాని, సచివాలయ, రెవెన్యూ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



రామనపూడిలో ధ్రువీకరణపత్రం అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, విక్టర్



పెదపారుపూడిలో ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎంపీపీ గోగం సురేష్, వైస్ ఎంపీపీ రజిని తదితరులు



జనార్ధనపురంలో ధ్రువీకరణపత్రాలు అందజేస్తున్న గుడివాడ ఆర్డీఓ పద్మావతి



పెదముత్తేవిలో ధ్రువీకరణపత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



లంకపల్లిలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీడీఓ సుధా ప్రవీణ్, సర్పంచి రత్నకుమారి

వాలీబాల్ టోర్నమెంట్ విజేత తాడినాడ

కైకలూరు: క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలుగా నిలుస్తోన్నాయని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. కలిదిండి మండలం పడమటిపాలెంలో ఈ నెల 12న ప్రారంభమైన పడమటిపాలెం ఓపెన్ వాలీబాల్ టోర్నమెంటు మంగళవారంతో ముగిసింది. బహుమతులను ఎమ్మెల్యే డీఎన్నార్ అందించారు. టోర్నమెంటుకు మొత్తం 35 జట్లు ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పశ్చిమగోదావరి, కోనసీమ జిల్లాల నుంచి వచ్చాయి. మొదటి బహుమతి తాడినాడ జట్టు గెలుచుకుంది. మొదటి బహుమతిగా రూ.25,000 ఎమ్మెల్యే డీఎన్నార్ సౌజన్యంతో అందించారు. రెండో బహుమతి పడమటిపాలెం జట్టుకు రూ.15,000 సర్పంచ్ సానా మీనా సరస్వతి అందించారు. మూడో బహుమతి వెంకటాపురం జట్టుకు రూ.12,000 ఏఎంసీ వైస్ చైర్మన్ పాము రవి అందజేశారు. నాలుగో బహుమతి సూరంపూడి జట్టుకు రూ.10,000 గాధిరాజు మణికిషోర్ వర్మ అందజేశారు. ఐదో బహుమతి సానారుద్రవరం జట్టుకు రూ.8,000 చిట్టూరి నరసింహారావు అందజేశారు. బెస్ట్ ఎఫెన్సర్‌గా నాగేంద్ర (సూరంపూడి), బెస్ట్ షెట్టర్‌గా చిట్టూరి నాగ జితేంద్ర (పడమటిపాలెం), బెస్ట్ డిఫెన్స్‌గా వంశీ (వెంకటాపురం), బెస్ట్ ఆల్‌రౌండర్లుగా మల్లి (తాడినాడ), పేరం ఆకాశ్ (పడమటిపాలెం) క్రీడాకారులు నగదు బహుమతులను అందుకున్నారు. న్యాయనిర్ణేతగా కె.శ్రీను వ్యవహరించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బొర్రా సత్యవతి, సర్పంచ్ సాన మీనా సరస్వతి, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, నిర్వాహకులు చిట్టూరి వెంకట సూర్యనారాయణ, వాసు కోటేశ్వరరావు, సాయి, గోపి కృష్ణ పాల్గొన్నారు.



విజేత తాడినాడ జట్టుతో ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

రోడ్లు, భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

కైకలూరు: వేమవరప్పాడులో రూ.82.65 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, కోట కలిదిండిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా కేటాయించిన రూ.20 లక్షలు, పంచాయతీ నిధులు రూ.20.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే డీఎన్నార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. అంతకు ముందు కైకలూరు మండలం వేమవరప్పాడు, కలిదిండి మండలం కోటకలిదిండిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వేమవరప్పాడు సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష ద్వారా ఎక్కడా లేని విధంగా 797 వివిధ రకాల ధ్రువపత్రాలను అందించామన్నారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు నిమిత్తం రూ.18,50,41,000 నిధులు కేటాయించామన్నారు. అనంతరం పలువురుకి వివిధ రకాల ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్ ఆకట్టుకుంది. ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ సేవాదల్ అధ్యక్షుడు బలే నాగరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు బొర్రా సత్యవతి, సర్పంచ్‌లు నున్న రాంబాబు, మసిముక్కు మారుతీప్రసన్న, మండల పార్టీ అధ్యక్షుడుభట్రాజు శివాజీ, తిరుమాని రమేష్, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, వైస్ ఎంపీపీ నాగలక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ పాము రవి, ఎంపీటీసీలు నీలి సుమన్, చాన్‌బాషా, వ్యవసాయశాఖ ఏడీఏ గంగాధరరావు, పంచాయతీరాజ్ డీఈఈ సురేస్, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, వ్యవసాయశాఖ ఏఈలు శేఖర్, నాగబాబు, దివ్య, పంచాయతీ సెక్రటరీ కిరణ్, ఉదయ్‌కుమార్, ప్రకృతి వ్యవసాయ సీఆర్పీ గౌతంకుమార్, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ అధ్యక్షులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



కైకలూరు మండలం వేమవరప్పాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

క్రైస్తవులపై దాడులను అరికట్టండి

కైకలూరు: క్రైస్తవులపై దాడులను అరకట్టాలని నియోజకవర్గ స్థాయిలో పలువురు ఫాస్టర్లు డిమాండ్ చేశారు. కైకలూరులో బీపీఎఫ్ చర్చిలో సమావేశమైన పాస్టర్లు అనంతరం ఏలూరు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు యోహాను ఆధ్వర్యంలోమంగళవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఫాస్టర్లు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా క్రైస్తువులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ క్రైస్తవులు, యూపీఎఫ్ నాయకులు డాక్టర్ జాన్ విక్టర్, ప్యాట్రిక్ పాల్, సేవకులు జేమ్స్ లివింగ్ స్టన్, ఎఫ్ఎఫ్‌సీఐ పుట్ట పీటర్, టేకుపూడి అబ్రాహం, నియోజకవర్గ దైవజనులు, విశ్వాసులు పాల్గొన్నారు.



కైకలూరులో క్రైస్తవుల శాంతి ర్యాలీ

విద్యుత్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకోండి

విద్యుత్‌శాఖ ఏఈ సురేష్‌బాబు

గుడివాడరూరల్: మండలంలోని మల్లాయపాలెం పరిధిలోని నిర్మించిన టిడ్కో గృహ సముదాయంలో ప్లాట్లకు విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఏఈ ఎస్.సురేష్‌బాబు కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్నవారు దరఖాస్తు చేసుకుంటే విద్యుత్ మీటర్, సర్వీస్ వైరు ఉచితంగా ఇస్తామని ఏఈ తెలిపారు. దీని కోసం లబ్ధిదారులు వారివారి ప్లాట్లకు సంబంధించిన ఇంటి పట్టా, ఆధార్ కార్డు జిరాక్సులు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో టిడ్కో ఇళ్ల సముదాయంలో నిర్మించిన నూతన విద్యుత్‌శాఖ సబ్ స్టేషన్‌లో అందజేయాలని కోరారు. ఈ అవకాశాన్ని టిడ్కో లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి మంగళవారం అభిషేకాలు నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు ఉదయానికే ఆలయానికి చేరుకుని స్వామివారి పుట్టలో పాలుపోసి దర్శించుకుని అభిషేకాలు చేయించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటీ వీరభద్రశర్మ ఆధ్వర్యంలో 150 మంది అభిషేకాలు చేయించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. చైర్మన్ శొంఠి నాగరాజు, పాలకవర్గ సభ్యులు, ఏర్పాట్లు పర్యవేక్షించారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని ఎంపీపీ అడవి కృష్ణ చెప్పారు. ఇటీవల దొడ్డిపట్లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కేటాయించిన రూ.10 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.12 లక్షలు కలిపి మొత్తం రూ.22 లక్షలతో చేపట్టిన రెండు సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచి చెరుకువాడ బలరామరాజు, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు భట్రాజు శివాజీ, గ్రామ ప్రముఖులు కరణం శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి

కలెక్టర్ రాజాబాబు

చిలకలపూడి(మచిలీపట్నం): మచిలీపట్నం నియోజకవర్గం పరిధిలోని సమస్యల పరిష్కారంపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. ఆయన చాంబర్‌లో మంగళవారం మచిలీపట్నం నియోజకవర్గ సమస్యలకు సంబంధించి బుధవారం జరగనున్న సమీక్షా సమావేశానికి ముందుగా స్థానిక ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని)తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే పేర్ని నాని నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జగనన్న ఇళ్లకు సంబంధించిన లే అవుట్లు, కాలనీలకు సంబంధించిన సమస్యలతో పాటు భూ సేకరణకు సంబంధించిన విషయాలను ఆయన అధికారులకు వివరించారు. పోర్టు నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ అంశాలు, జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఇళ్ల నిర్మాణాలు చురుకుగా సాగేందుకు అధికారుల పర్యవేక్షణ తదితర అంశాలపై చర్చించారు. లబ్ధిదారులు ఎంచుకున్న ఆప్షన్-3 కింద ప్రభుత్వమే కట్టించనున్న ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్, ఆర్డీఓ ఐ. కిషోర్, మునిసిపల్ కమిషనర్ జి. చంద్రయ్య, తహసీల్దార్ శ్రీవిద్య, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

ముదినేపల్లి రూరల్: మండలంలో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఎంపీడీవో పీ మల్లీశ్వరి అన్నారు. మండలంలోని గురజ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడి ఈడు గల పిల్లలు ప్రతి ఒక్కరు పాఠశాలలో ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాపరంగా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను తల్లిదండ్రులకు వివరిస్తూ క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ నూరుశాతం విద్యార్థులు పాఠశాలలోనే భోజనం చేసేందుకు సహకరించాలన్నారు. పాఠశాల రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆవరణ, మరుగుదొడ్లు పరిశీలించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు.



గురజ పాఠశాలలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంపీడీవో మల్లీశ్వరి